ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందుకు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 25TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 352 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 25 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 352 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

- మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక
- ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ,మార్చి24 దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు

➤ 2వ పేజిలో..

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

- ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు
- విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
- మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా
- బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
- బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
- గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
- బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు



హైదరాబాద్,మార్చి24(అక్షరం న్యూస్) బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చు కుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ

➤ మిగతా 2వ పేజిలో..



## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

- క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
- క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు
- హిందువుల,సిక్కు, బౌద్ద మత్‌స్థులకే కుల హక్కులు
- ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మార్చి24 (అక్షరం న్యూస్) మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే

➤ మిగతా 2వ పేజిలో..

## లొంగిపోయిన మావోయిస్ట్ నేత పాపారావు



హైదరాబాద్,మార్చి24 ((అక్షరం న్యూస్): మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 17 మంది అనుచరులతో బీజాపూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన వారిలో 10 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వారి నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. అతడిపై 50 కేసులు ఉన్నాయి. సుక్మా జిల్లా కలెక్టర్ అపహరణ ఉదంతంలో పాపారావు కీలక పాత్ర పోషించాడు. 76 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోనూ ఇతడి హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రణాళికలు

- రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు
- మేడ్చెల్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న మల్లారెడ్డి
- అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్,మార్చి24(అక్షరం న్యూస్) బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులకు తాము నిధులు మంజూరు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబందించి.. సిఎం రేవత్ రెడ్డి ఓ ప్రణాళికను తీసుకున్నారని అన్నారు. అసెంబ్లీలోలో సభ్యులు అడిగిన ప్రశ్నల సందర్భంగా శ్రీధర్ బాబు మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబందించిన విషయంపై మాట్లాడారు. జిహెచ్ఎంసి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు చేశామని, రూ. 122 కోట్లు మాత్రమే

➤ మిగతా 2వ పేజిలో..

## ట్రంప్ తగ్గినట్టేనా..?

హైదరాబాద్,మార్చి24(అక్షరం న్యూస్)



నిన్నగాక మొన్న ఇరాన్‌ను పూర్తిగా తుడిచి పెట్టేస్తానంటూ భీకరగర్జనలు చేసిన అమెరికా అధ్యక్షుడు ఇంతలోనే చర్చల గురించి మాట్లాడటం, ఓ ఐదురోజులు దాడులు ఆపాలని నిర్ణయించడం ఆశ్చర్యం. ఎదుటిపక్షాన్ని దుంప నాశనం చేస్తున్న ఈ దశలో ఎవరూ ఆగరు, కాల్పుల విరమణకు తావేలేదు అన్నాడాయన ఎంతో అహంభావంతో వైట్‌హౌస్‌లో. కానీ, ఇంతలోనే ఆయన మాటతీరు మారిపోయింది. ఈ ఐదురోజుల విరామం వెనుక వ్యూహం ఉన్నదని, మరింత గట్టిగా కాటువేయడానికే కాలువెనక్కుతీసుకుంటున్నట్టు కనిపిస్తున్నాడని కొందరంటారు. గత ఏడాది జూన్‌లో ఇరాన్ అణుస్థావరాలమీద అమెరికా యుద్ధవిమానాలు దాడిచేసినప్పుడు అది అంతగా ప్రతిఘటించలేదు. దీనితో, ఇరాన్‌ను సులభంగా కబళించవచ్చునని ట్రంప్ భ్రమపడి ఉండవచ్చు. ఇప్పుడది చుక్కలు చూపిస్తూండటంతో, ఇరాన్‌మీద యుద్ధం స్వల్పకాలిక విహారయాత్ర కాదని అర్థమై, బయటపడే దారులకోసం వెతుకుతున్నాడని కొందరి వాదన. ఈ ఐదురోజుల విరామం నిజమేనా, నిలుస్తుందా అన్న అనుమానాలను అటుంచితే, మళ్ళీ అమెరికా దాడులంటూ మొదలైతే

➤ మిగతా 2వ పేజిలో..



## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

- పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు
- ముందుకు వచ్చిన మహీంద్రా తదితర కంపెనీలు
- రవాణామంత్రిపొన్నంప్రభాకర్

హైదరాబాద్,మార్చి24 హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం

## ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు

- ఫార్ములా రేస్‌లో న్యాయస్థానంలో పోరాడుతాం
- అందాల పోటీలతో సాధించిందేమిటో చెప్పాలి: కెటిఆర్



హైదరాబాద్,మార్చి24 ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎవరికి అనుచిత లబ్ది చేకూర్చామని ఆరోపిస్తున్నారో.. వారి పేరే లేదని చెప్పారు. ఈ కేసులో న్యాయపోరాటం చేస్తామని.. న్యాయస్థానాలపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. రూ.200 కోట్లతో నిర్వహించిన మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? అని ప్రశ్నించారు. ఎన్ని చేసినా ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు పోరాడతామన్నారు. 'ఈ కేసులో ఏమీ లేదని ఛార్జిషీట్‌లో ప్రభుత్వం మళ్లీ అంగీకరించింది. మేం కట్టింది రూ.45 కోట్లయితే.. రూ.500 కోట్లు, రూ.600 కోట్లు అని చెబుతున్నారు. విధానపరమైన లోపం ఉన్నట్లుందని ఛార్జిషీట్ ద్వారా తెలుస్తోంది. తప్పు జరిగితే..

## పశ్చిమాసియా సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొందాం

- రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన



న్యూఢిల్లీ, మార్చి 24: పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలకు చెందిన నిపుణులు, అధికారులతో 7 బృందాలను ఏర్పాటు చేసినట్టు ప్రధాని మోదీ తెలిపారు. చమురు, సరఫరా వ్యవస్థలు, ఎరువులు సహా ఇతర అంశాలపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేలా ఈ బృందాలు వ్యూహాలు రచిస్తాయన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయాన్ని అవకాశంగా తీసుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని, గ్యాస్ సహా ఇతర ఉత్పత్తుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం రాజ్యసభలో ప్రధాని ప్రకటన చేశారు. పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభాన్ని సృష్టించిందన్నారు. ఈ నేపథ్యంలో అవకాశం ఉన్న అన్ని మార్గాల ద్వారా గ్యాస్, క్రూడాయిల్ వంటివాటిని సమీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ రాబోయే రోజుల్లోనూ కొనసాగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎరువుల సరఫరాకు ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. పశ్చిమాసియా సంక్షోభం ఓ ప్రత్యేక స్వభావం కలిగి ఉందని ప్రధాని అన్నారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో

➤ మిగతా 2వ పేజిలో..

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

➢ మొదటి పేజీ తరువాయి

వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# ట్రంప్ తగ్గినట్టేనా..?

➢ మొదటి పేజీ తరువాయి

యుద్ధం ప్రభావంతో యావత్ ప్రపంచం సమీప భవిష్యత్తులో కోలుకోలేదన్న మాట వాస్తవం.ట్రంప్ ఎందుకు తగ్గారు? ఎవరికీ అంతుచిక్కడం లేదు. దాడిచేయమని చెప్పింది నువ్వేగా అంటూ పక్కనే ఉన్న తన రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌ను ఉద్దేశించి ట్రంప్ చేసిన వ్యాఖ్య ఆయన మానసికస్థితికి అద్దం పడుతోందని విశ్లేషకులు అంటున్నారు. ఇరాన్ ప్రతిఘటన ట్రంప్ లెక్కకు అందలేదన్నది వాస్తవం. గల్ఫ్‌దేశాలను దాడులతో ఉక్కిరిబిక్కిరిచేస్తూ, జలసంధిని గుప్పిట్లో పెట్టుకొని యావత్ ప్రపంచాన్ని ఇరాన్ ఒత్తిడికి గురిచేస్తోంది. 48గంటల్లో హార్ముజ్‌ని పూర్తిగా వదిలిపెట్టకపోతే విద్యుత్ కేంద్రాలను పేల్చేస్తామన్న ట్రంప్ హెచ్చరికను సైతం ఇరాన్ తేలికగా తీసిపారేసింది. పశ్చిమాసియాలోని ప్రతీ కీలక సదుపాయం, చమురు క్షేత్రం సర్వనాశనమైపోతాయని తిరిగి హెచ్చరించింది. జలసంధిని విముక్తిచేయండని నాటో దేశాలను బతిమాలినా, బెదిరించినా, అవమానించినా ఫలితం లేకపోయింది. ఇరాన్ క్షిపణిసామర్థ్యాన్ని కూడా అమెరికా సరిగా అంచనావేయలేకపోయింది. నాలుగువేల కిలోమీటర్ల దూరంలో ఉన్న డీగో గార్సియాను కూడా అది ఢీకొట్టగలుగుతోంది, మరోపక్క ఇజ్రాయెల్ అణుకేంద్రం పక్కనే క్షిపణిని ప్రయోగించి దానికి నిద్రపట్టకుండా చేసింది.

ఈ కొద్దిరోజుల యుద్ధానికే గల్ఫ్‌దేశాల్లో అన్ని రంగాలు దెబ్బతిని, భారీ నష్టాలను మూటగట్టుకొని, ట్రంప్‌మీద ఒత్తిడి పెంచడంతో ఆయన మళ్ళీ చర్చల గురించి మాట్లాడుతున్నారని కొందరి వాదన. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ అమెరికాతో తాము చర్చలు జరపడం లేదని, ఎన్నిరోజులైనా యుద్ధం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఇరాన్ ప్రకటించింది. నిజంగానే ఏదోదారిలో మంతనాలు ఒకవేళ మొదలైనా, కాల్పుల విరమణ కొనసాగిన పక్షంలో, చర్చలు సైతం మరికొంత కాలం జరగడం వినా, ఈ ఐదురోజుల్లోనే అవి ఫలప్రదమైపోతాయని ఎవరూ నమ్మరు. ఈ విరామాన్ని వాడుకొని చమురు మంటలను కాస్తంత చల్లార్చడం, ఇరాన్‌మీద ముప్పేటదాడికి సమస్త సైన్యాన్నీ మోహరించి, మారణాస్త్రాలను సంసిద్ధం చేసుకోవడం ఆయన లక్ష్యం కావచ్చు. చర్చల ముసుగులో యుద్ధం చేయడం ఆయనకు అలవాటు. గత ఏడాది చర్చలు పూర్తిగా ఫలప్రదమైనా కూడా ఆయన ఇరాన్‌మీద విరుచుకుపడ్డాడు. మొన్న ఫిబ్రవరిలో ఒకపక్క జెనీవాలో మాటలు సాగుతూంటే, మరోపక్క ఈయన యుద్ధసన్నాహాలు చేసుకున్నాడు, అవి ముగిసిన రెండోరోజునే ఖమేనీ సహా సీనియర్ నాయకులను హతమార్చాడు. కాస్తంత విరామాన్ని ప్రకటించినంత మాత్రాన యుద్ధం కొలిక్కివచ్చేస్తుందని నమ్మడం కష్టం. ఇరాన్ యుద్ధం కోసం రెండువందల బిలియన్ డాలర్లు కావాలని అమెరికన్ కాంగ్రెస్‌ను ఆయన ఇప్పటికే అడిగాడు. దాదాపు రెండులక్షలమంది అమెరికన్ సైనికులు ఇరాక్‌లో ఉంటూ, యుద్ధం పతాకస్థాయికి చేరిన దశలో కూడా అప్పటి అధ్యక్షుడికి ఇందులో సగం కూడా అవసరపడలేదు. ఇరాన్ మీద సుదీర్ఘయుద్ధానికి ట్రంప్ సిద్ధపడుతున్నాడు. అణ్వాయుధాలను వదులుకోవడానికి ఇరాన్ ప్రస్తుత నాయకత్వం కూడా అంగీకరించనందున ఆ దేశాన్ని దుంపనాశనం చేయవలసి వచ్చిందని చెప్పడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. గాజాను మించిన ఘోరాలను, మరో మారణకాండను మిగతా ప్రపంచం కళ్ళప్పగించి చూడబోతోంది.

# పశ్చిమాసియా సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొందాం

ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతికూల పరిస్థితులు చాలా కాలం కొనసాగే అవకాశం ఉందన్నారు.

### ఆర్థిక వృద్ధి కొనసాగుతుంది!

సంక్షోభంతో సంబంధం లేకుండా ఆర్థిక వృద్ధి కొనసాగుతుందని ప్రధాని మోదీ తెలిపారు. “పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చర్చలు, దౌత్యపరమైన అంశాల ద్వారా ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పాలని భారత్ కోరుకుంటోంది. ఈ యుద్ధంతో సంబంధం లేకుండా మన ఆర్థిక వృద్ధి కొనసాగుతుంది.” అని మోదీ అన్నారు. యుద్ధాన్ని నిలుపుదల చేసి, హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నదే మన లక్ష్యమని తెలిపారు. “సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేలా ప్రోత్సహించడమే మన ప్రయత్నం. ఈ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవు.” అని ప్రధాని వ్యాఖ్యానించారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభంపై రాజకీయ పక్షాలతో చర్చించేందుకు కేంద్రం బుధవారం సాయంత్రం 5 గంటలకు సమావేశం ఏర్పాటు చేసింది.

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

➢ మొదటి పేజీ తరువాయి

చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య పక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, 'ఆడలేక మధ్యలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన ప్రసంగాన్ని ముగించారు.

# జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రణాళికలు

➢ మొదటి పేజీ తరువాయి

ఖర్చు చేశారని ఎమ్మెల్యేలు చెప్పారని తెలియజేశారు. 2016 లో ఎస్ఆర్ డిపిని తీసుకువచ్చారని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.జవహర్ నగర్ ప్రాంతం తన గుండెకాయ అని మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ చెత్త అంత అక్కడే వేస్తున్నారని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఆయన ప్రస్తావించారు. ఇన్ చార్జి మంత్రి శ్రీధర్ బాబు అంటే తనకు చాలా అభిమానం అని తెలియజేశారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హయాంలో ఏర్పాటు చేశారని, మేడ్చల్ నియోజకవర్గాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. జవహర్ నగర్ చెత్తతో రెండున్నర లక్షల మంది అవస్థలు పడుతున్నారని, వాసన భరించలేకపోతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచానా అని అనిపిస్తుందని, తనపై కుట్ర పన్నుతున్నారని మల్లారెడ్డి ధ్వజమెత్తారు. మేడ్చల్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని అన్నారు. మేడ్చల్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చారు. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోరీలు, కరెంటు స్తంభాలు లేవు. జవహర్‌నగర్‌లో చెత్త కొండ పేరుకుపోతోంది. వాతావరణ కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీధరన్నా మీకు దండం పెడతా. మాపై పగపట్టకండి. దయచేసి మేడ్చల్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించండి‘ అని మల్లారెడ్డి కోరారు. అలాగే గత పదేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు లేవని వ్యాఖ్యానించారు. దీనిపై శ్రీధర్ బాబు స్పందించారు. నిజాలు చెప్పినందుకు మల్లారెడ్డిని అభినందించారు. గత పదేళ్లగా అభివృద్ది జరగలేదని తాము అంటున్నామని అన్నారు. ఇదిలావుంటే రేవంత్ రెడ్డిని సీఎంని చేసింది తానేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ తప్ప మరెవరూ పవర్‌ఫుల్ నాయకుడు లేరని రెడ్డి సంఘం సమావేశంలో తానే చెప్పానని గుర్తుచేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఎవరు అవునన్నా, కాదన్నా తాను, రేవంత్ అన్నదమ్ములమేనని చెప్పారు.

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్టేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ర వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷-టం÷-మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..

ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్టిక్స్,, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్టిక్ర్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిటైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్టేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు

బ్యాంకు ఖాతాలోని డబ్బును ఎందుకు రికవరీ చేయలేదు? ఈ కేసులో ఏమీ లేదని నేను మొదట్నుంచీ చెబుతున్న విషయాన్ని ప్రభుత్వం ధ్రువీకరించింది. ఎలక్టిక్ర్ వాహనాల విషయంలో హైదరాబాద్‌ను ప్రపంచపటంలో పెట్టేందుకు చేసిన ప్రయత్నమే ఫార్ములా ఈ-కార్ రేస్‘ అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

# మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే ప్రతిష్ట

- గతంలోనే హైకమాండ్ హామీ ఇచ్చింది
- మరోమారు మంత్రి పదవిపై పెదవి విప్పిన రాజగోపాల్

హైదరాబాద్,మార్చి24 కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. తనకు పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గతంలో హామీనిచ్చిన అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియదన్నారు. నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదు. ఏ పదవి లేకున్నా రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందన్నారు. నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నా లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమన్నారు. తనకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని.. నిన్న ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీ లేదు, ఎదురుపడితే పలకరించుకున్నామని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ కేటీఆర్‌తో కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానన్నారు.మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం గతంలో కూడా హామీ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. హై కమాండ్ ఇప్పుడు ఏం చేస్తుందో తెలియదని చెప్పుకొచ్చారు.

## అయ్యప్ప ఆలయ ప్రారంభానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



కామారెడ్డి జిల్లా/లింగంపేట్: ఎల్లారెడ్డి/మార్చ్ 24/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి డివి జన్ కేంద్రంలోని లింగంపేటమండల కేంద్రం లో నూతనంగా నిర్మితమైన శబరిమల అ య్యప్పస్వామి ఆలయ ప్రారంభోత్సవ కా ర్యక్రమానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ కు మంగళవారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వానపత్రికను అంద చేశారు ఈ ప్రారంభోత్సవానికి కేరళ రాష్ట్రం లోని అయ్యప్ప స్వామి పందల రాజు వం శస్తులైనరాజానారాయణవర్మ రవివర్మ హా జరుకానుండగా ఆచారి బ్రహ్మశ్రీ ఉన్నీ కృష్ణ న్ నంబూద్రి ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు

## డీసీసీ మెడికల్ హెల్త్ వింగ్ చైర్మన్‌గా డా. యశ్వంత్ రామచంద్ర

- ఎల్లారెడ్డి దేవి హాస్పిటల్ వైద్యుడికి జిల్లా స్థాయి గౌరవం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 24/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలోని దేవి హాస్పిటల్ కు చెందిన ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాయశ్వంత్ రామచంద్ర కా మారెడ్డి జిల్లా డీసీసీ (డాక్టర్స్ మెడికల్ ఢ హెల్త్ వింగ్) చైర్మన్‌గా నియమితులయ్యా రు మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మద న్ మోహన్ రావుతనచేతులమీదుగాఆయ నకు నియామకపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు వైద్య లు డా యశ్వంత్ రామచంద్రకి శుభాకాంక్ష లు తెలిపారుదేవిఆసుపత్రి ద్వారా ప్రజల కు అందుతున్న సేవలకు ఇది ప్రతిఫలమని అభిప్రాయపడ్డారు దేవిఆసుపత్రి ద్వారా ఎ న్నో ఏళ్లుగా ప్రజలకు నాణ్యమైన వైద్య సే వలుఅందిస్తూవిశ్వాసంపొందినడా యశ్వం త్ రామచంద్రకి ఈ పదవి రావడం స్థానిక వైద్య రంగానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని అభిప్రాయపడ్డారు అనంతరం డా యశ్వం త్ రామచంద్ర మాట్లాడుతూ తనపై ఉంచి న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజల ఆ రోగ్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారుఈ అవకాశాన్నికల్పించినఎమ్మెల్యే మదన్ మో హన్ రావుకు డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లి కార్జున్ కుఆయనకృతజ్ఞతలుతెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ తిమ్మారెడ్డి మాజీసర్పంచ్ శ్రీని వాస్ రెడ్డి దేవి ఆసుపత్రి నిర్వాహకులు మ హిపాల్ తదితరులు పాల్గొన్నారు

## నిన్న హామీ ఇచ్చారు,నేడు నెరవేర్చారు

- రైతన్నకు తోడుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్




చొప్పదండి /కరీంనగర్,మార్చి 24 (అక్షరం న్యూస్ )

ఎలాంటి సమస్య అయినా సరే అడగగానే తీర్చే నాయకులున్నంత కాలం అభివృద్ధి వరుగులుపెడుతుంది అనడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరే సాక్ష్యం అని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. మహేష్ మాట్లాడుతూ రైతుల కోరిక మీద మొక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రశీ ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరిగిన రైతులు నష్టపోకుండా ఉండాలనే సదుద్దేశంతో 24 గంటల్లోనే కరీంనగర్ జిల్లాలోనే ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కు కేటాయించడం ఎమ్మెల్యేకు రైతుల పట్ల చొప్పదండి నియోజకవర్గం పట్ల ఉన్న ప్రేమ కు నిదర్శనంగా నిలిచింది.ఒక రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వాడిగా కొనుగోలు కేంద్రశీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి చొప్పదండి మండల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మహేష్ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎలాంటి అవస్థలు పడకూడదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తమకు తెలియజేయాలని నిత్యం రైతులకు వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు మహేష్ తెలిపారు.

# రాజకీయ ఎదుగుదలతోనే సామాజిక గుర్తింపు

- వైశ్యులకు రాజకీయ చైతన్యం అవసరం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు
- ఐవిఎఫ్ జిల్లాఅధ్యక్షుడుఎర్రంచంద్రశేఖర్




కామారెడ్డి/మార్చ్ 24/అక్షరం న్యూస్:

కా మారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి భ గవతి ఆలయంలోఇంటర్నేషనల్ వైశ్య ఫెడ రేషన్(ఐవిఎఫ్)ఆధ్వర్యంలోమంగళవారం రాజకీయ పదవులను పొందిన ఆర్యవైశ్యు లను ఘనంగా సన్మానించారుఈ సందర్భం గా ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశం లో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజకీయ ఎదుగుదలతోనే వైశ్యులకుసామాజిక గుర్తింపు లభిస్తుందని ఐక్యమత్యంగాముందుకుకదిలినప్పుడే వై శ్య సమాజానికిరాజకీయ గుర్తింపు ఏర్పడు తుందని అన్నారుజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులుగా నియామ కమైన గంప ప్రసాద్ పాత దివ్యవలిపిశెట్టి భాస్కర్ లను ఈ సందర్భంగా ఘనంగా స న్మానించారుపదవులను పొందడం గొప్ప దనం కాదని ఆ పదవికి తగిన న్యాయం చే యాలని వైశ్య సమాజంతో పాటు సామాజి క సేవలో భాగస్వాములుగానిలిచి ప్రత్యేక గుర్తింపును పొందాలనిసూచించారు అనం తరం ఆలయంలో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి దొంతి సుధాకర్ కోశాధికారి కస్వ వెంక టేష్ ఉపాధ్యక్షుడు కొత్త బీమ్ రాజ్ మహి ళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుక్క రజని చిలువేరి శ్రీదేవి ఉపాధ్యక్షురా లు కస్వలలిత దొంతిఅర్చన సౌమ్య ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షుడు ఎల్లంకి సుదర్శన్ ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్ కోశాధికారి నంగునూరి కాశీనాథం సలహా దారులు రాజూరి మనోహర్ జిల్లా పిఆర్వో కొత్త సంఘరాజు దోమకొండ శ్రీనివాస్ మురి కి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి మత్తమాలలో నేడు మెగా మెడికల్ క్యాంపు

- వైద్యాధికారి : డాక్టర్ శరత్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్24/అక్షరం న్యూస్:

మత్తమాల ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నేడు మెగా మెడికల్ క్యాంప్ ని ర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్ తెలిపారు ప్రజాపాలన - ప్రగతి ప్ర ణాళిక కార్యక్రమములో భాగంగా మంగ ళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మత్తమా లఆవరణలో వివిధవ్యాధులపై మెగా మెడి కల్ క్యాంపు ను ఏర్పాటు చేసినట్లు తెలిపా రుఈ క్యాంపులోగైనకాలజీ ఆర్థోపెడిక్ ఒప్త మాలజీ పీడియాట్రిక్ జనరల్ మెడిసిన్ తో పాటు డెంటల్ విభాగాలకు చెందిన ప్రము ఖ వైద్య నిపుణులు పాల్గొనిరోగులకు సేవ లుఅందిస్తారనితెలిపారుఎల్లారెడ్డి మండల పరిధిలోని ప్రజలు ఈఅవకాశాన్ని వినియో గించుకొని ఉదయం9 గంటల నుండి క్యాం పుకు హాజరై తమ పేరును నమోదు చేసు కొని అవసరమైన వైద్య పరీక్షలు చికిత్సలు పొందడంతో పాటుఉచితంగామందులు తీ సుకోవాలని సూచించారు క్యాంపుకు హాజ రయ్యేవారు ఆధార్ కార్డుతో పాటు తమ మొబైల్ ను తీసుకురావాలని సూచించారునేడునిర్వహించేమెగామెడికల్ క్యాంపును విజయవంతం చేయడానికి ఉపజిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయంసిబ్బంది సిహెచ్ ఓ ఠాకూర్ హెచ్ ఇఓ పాశం గోవిందరెడ్డి వై ద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్ హెచ్ ఇ ఓ జనార్దన్ రెడ్డి రాణి రాజేశ్వరి తదితరులు వైద్య సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి అవసరమైన సూచనలు సలహాలను అందచేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎ త్తున పాల్గొని క్యాంపు విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

- ఎంఎల్ఏ : మదన్ మోహన్ రావు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 24/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డినియోజకవర్గాన్ని వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి సూక్ష్మ చి న్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చే యాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహ న్ రావు అసెంబ్లీలో ప్రస్తావించారు ప్రాంతీ య అభివృద్ధి కొరకుసరైనప్రణాళికలుసమ ర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు అభివృద్ధిలో వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రాంత యువతకు ఉపాధి క ల్పించడంఎంతోఅవసరమనిదీనికిపరిశ్రమ లస్థాపన కీలకమని తెలిపారు ప్రణాళికలు ఉంటేనే అభివృద్ధి ప్రారంభించబడుతుంద ని దీనివల్లనే నియోజకవర్గ ప్రజల జీవితా లు బాగుపడతాయని అన్నారు పరిశ్రమల ఏర్పాటుద్వారానేస్థానికంగాఉపాధి అవకా శాలుపెరిగివలసలు తగ్గి ప్రజలుఆర్థికంగా బలపడతారని అభిప్రాయపడ్డారు ఈ దిశ గా ప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టాలని ఆ యన కోరారు.

## రఘునాథపల్లి అంగడి వేలం వాయిదా



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చ్ 24:

:2026-27 సంవత్సరానికి గాను రఘునాథపల్లి మండలకేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడి వేలం పాటను మంగళ వారం మండలకేంద్రంలోని కమ్యూనిటీ హాల్ భవనంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా డిఎల్పిఓ వెంకట్ రెడ్డి పాల్గొని అయన సమక్షంలో అంగడి వేలం నిర్వహించడం జరిగింది. 20 మంది పాల్గొన్న బహిరంగ వేలం పాటలో గత సంవత్సరం ఆఫ్ సెట్ ప్రైస్ కన్నా తక్కువ కోట్ కావడంతో అంగడి వేలాన్ని డిఎల్పిఓ వెంకట్ రెడ్డి తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది.తదుపరి వేలంపాటను బుధవారం (నేడు) ఉదయం 10 గంటలకు కమ్యూనిటీ హాల్ భవనంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ బాలకిషన్ తెలిపారు.ఇట్టి వేలం పాటలో ఎంపీఓ వెంకటేశ్వర్లు,కారోబార్ అజ్మత్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిగూడెంలో అంగరంగ వైభవంగా దుర్గమ్మ పండుగ ఉత్సవాలు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 24:

మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో మూడు రోజుల పాటు నిర్వహించే దుర్గమ్మ పం డుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజయిన మంగళవారం ఎల్లమ్మ పుట్ట బంగారం తీస కరావడానికి సర్పంచ్ గడ్డం జోజితో పాటు గ్రామస్థులు ఊరేగింపుగా వెళ్లారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన బంధుమిత్ర లతో గ్రామమంతా సందడిగా మారడంతో పండుగ వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపించింది. బుధవారం జరిగే విందు వేడుకలతో పండుగ ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలలో సర్పంచ్ గడ్డం జోజి, మాజీ సర్పంచ్ మడికంటి మాదవిమధు, ఉప సర్పంచ్ సుమన్. శెట్టి మాధవ రావు. పెంతాల ఎల్లారెడ్డి, పర్వత కృష్ణ, గంపల పరుశరాములు, మడికంటి ఎల్లయ్య, పల్నాటి శ్రీనివాస్, పర్వత యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## టీబీ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి.

- డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 24:

టీబీ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం అంకత భావంతో కృషి చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. మల్లిఖార్జున్ రావు అన్నారు. ప్రపంచ టీబీ డే సందర్భంగా మండలంలోని ఖిలాషాపూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం జరిగిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున్ రావు ప్రారంభించి మాట్లాడారు. జనగామ జిల్లాను టీబీ రహిత జిల్లాగా చేయడానికి వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు శిబిరంలో 228 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 92 మందికి ఎక్స్-రేలు తీశారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక వైద్యాధికారి బి.స్రవంతి, పోగ్రాం అధికారులు డాక్టర్ సధీర్, అశోక్, కమలహాసన్, సిహెచ్వి రామ్ కిషన్, సర్పంచ్ శాగ కవిత, సూపర్వైజర్లు సుజనా, రజని, డాక్టర్ మానస, డిపిసి మధుశ్రీ, చంద్రా రెడ్డి, శ్రీనివాస్, అంజు కుమార్, సుమన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 24:

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మండల కేంద్రంలోని కానుగుల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ తో పాటు డ్రైవర్ అన్నం సంతోష్ ను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుక ఉన్నారు. అనంతరం పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## సింగరేణి చైర్మన్ ను కలిసిన రామగుండం మేయర్ స్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర అభివృద్ధికి సహకరించాలని సింగరేణి ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ద ప్రకాష్ ను మేయర్ మహంకాళి స్వామి కోరారు. హైదరాబాద్ లో మంగళ వారం సింగరేణి సి అండ్ ఎండి కార్యాలయంలో ఆయనను మేయర్ స్వయంగా కలిసి పూల మొక్క బహుమతి గా అందజేశారు. రామగుండం నగర పరిధిలో సింగరేణి ప్రభావిత ప్రాంతం ఎక్కువగా ఉన్నందున కశీపనీ సామాజిక భాధ్యతగా నగర అభివృద్ధి లోభాగం పంచుకోవాలని కోరారు .రామగుండం నగరాన్ని స్వచ్ఛ నగరం గా రూపొందించడం లో కలిసి రావాలని కోరారు. సింగరేణి సి ఉ ఎం డి సానుకూలంగా స్పందించినట్లు మేయర్ తెలిపారు.

## కోడూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతిపత్రం



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 24:

మండలంలోని కోడూరు గ్రామానికి బీటీ రోడ్డు ఉన్న బస్సు సౌకర్యం లేదని,

కోడూరుకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్థులు మంగళవారం జనగామ ఆర్టీసి డిపో మేనేజర్ స్వాతికి వినతి పత్రం అందజేశారు. దీంతో డిఎం సానుకూలంగా స్పందించి త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గొరిగె భాస్కర్, చాగంటి యాదగిరి, భాషపాక మధు, కౌడ వీరేష్, మణికుమార్, దుబ్బాక అజిత్, చిట్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడెం పంచాయతీ నిధుల రగడ

- రంగంలోకి ఎంపీఓ రామకృష్ణ
- మాజీ సర్పంచ్ సుగుణ కిషన్ బిల్లులు ఇవ్వడం లేదని కలెక్టర్‌కు వినతి

బిల్లులు ఇచ్చేందుకు ప్రస్తుత సర్పంచ్ అభ్యంతరం




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మార్చి 25(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం పంచాయతీలో నిధుల పంచాయితీ ముదిరింది. పాత బిల్లుల చెల్లింపు విషయంలో మాజీ, ప్రస్తుత సర్పంచ్‌ల మధ్య మొదలైన వివాదం.. ఇప్పుడు అధికారుల విచారణకు దారితీసింది. రికార్డుల్లో సంతకాలు నావే కానీ మేటర్ నాది కాదంటూ సెక్రటరీ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు చర్చంశం నియంగా మారింది.

రామన్నగూడెం గ్రామ పంచాయతీలో గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు విడుదలయ్యాయి. అయితే, ఆ బిల్లులను ప్రస్తుత సర్పంచ్ క్లియర్ చేయడం లేదని, తన బకాయిలు ఇవ్వడం లేదని మాజీ సర్పంచ్ సుగుణ కిషన్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.


ఈ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్ ఆదేశాల మేరకు.. కొత్తగూడ మండల పరిషత్ అధికారి యంపిఓ( వీూ) రామకృష్ణ నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిధుల మళ్లింపు లేదా నిలిపివేతపై ఆరా తీశారు. విచారణలో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం వెలుగులోకి వచ్చింది. ఎం.బి (వీడీ) రికార్డులను పరిశీలించగా.. వాటిపై ఉన్న సంతకాలు తనవేనని పంచాయతీ కార్యదర్శి అంగీకరించారు. కానీ, ఆ సంతకాల పైన రాసిన వివరణ తాను రాయలేదని,చెప్పడం సంచలనం సృష్టిస్తోంది. విచారణ ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు

# డిలిమిటేషన్ తర్వాత ఓటర్ల భారీ పెరుగుదల

- రామగుండం నియోజకవర్గంలో 80 వేల పెరుగుదల రెండు నియోజకవర్గాలుగా రామగుండం




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ కేంద్ర ప్రభుత్వం లోక్సభ అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50% పెంచాలని నిర్ణయం తీసుకోవడంతో రామగుండం నియోజకవర్గం కూడా రెండు నియోజకవర్గాలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. గత కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలు నిజం కానున్నాయి. ఇదే జరిగితే రామగుండం అర్బన్ రామగుండం రూరల్ నియోజకవర్గం ఏర్పడే అవకాశం ఉంది. ఒకటి ఎస్సీకి మరొకటి జనరల్ కు కేటాయిస్తారని ఊహగానాలు జరుగుతున్నాయి. దీంతో రాజకీయ పార్టీల్లో అన్ని సమీకరణలు మారే అవకాశం ఉంది. 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగే క్రమంలో ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మేడారం గా ఉన్న నియోజకవర్గం ప్రస్తుతం రామగుండం జనరల్ నియోజకవర్గంగా మారింది. మేడారంలోని కొన్ని గ్రామాలను ధర్మపురి పెద్దపల్లి చొప్పదండి నియోజకవర్గం లో విలీనం చేశారు. కాగా2008 డిలిమిటేషన్ తర్వాత ఏర్పడిన రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో గత దాదాపు పదిహేనేళ్లలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2009లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుమారు 1.35 లక్షల ఓటర్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.14 లక్షలకు చేరుకుంది. అంటే దాదాపు 80 వేల మంది ఓటర్లు పెరిగినట్లు ఎన్నికల గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ పెరుగుదల నేపథ్యంలో భవిష్యత్తులో మరో నియోజకవర్గం ఏర్పడే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. రామగుండం రూరల్ నియోజకవర్గం ఏర్పడితే మంథని నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలు రామగుండంలో విలీనం చేసే అవకాశం ఉంది. పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామాలను కూడా విలీనం చేస్తారని తెలుస్తోంది.రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల పెరుగుదల ప్రతి ఎన్నికలో స్పష్టంగా కనిపిస్తోంది.2009లో సుమారు 1.35 లక్షల ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో, 2014 ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య సుమారు 1.48 నుంచి 1.50 లక్షల వరకు పెరిగింది. ఆ తర్వాత 2018 అసెంబ్లీ ఎన్నికల సమయానికి ఈ సంఖ్య 1,59,953 కు చేరుకుంది.2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమయంలో నవీకరించిన ఓటర్ల జాబితా ప్రకారం రామగుండం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య ఒక్కసారిగా పెరిగి 2,12,364 కు చేరింది. తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సంఖ్య మరింత పెరిగి 2,14,974 మంది ఓటర్లుగా నమోదైంది.ఈ పెరుగుదల ప్రధానంగా గోదావరిఖని, రామగుండం పట్టణ ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మిక కాలనీలు, ఉద్యోగ అవకాశాల కారణంగా జనాభా పెరగడం వల్ల జరిగిందని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో ప్రధానంగా రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలు ఉండగా, గోదావరిఖని నగరపాలక సంస్థ కీలక పట్టణ కేంద్రంగా ఉంది.ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో భవిష్యత్తులో డిలిమిటేషన్ జరిగితే రామగుండం నియోజకవర్గాన్ని అర్బన్ -- రూరల్‌గా విభజించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గోదావరిఖని, రామగుండం, పరిశ్రమల ప్రాంతాలను కలిపి అర్బన్ నియోజకవర్గంగా, గ్రామీణ ప్రాంతాలను రూరల్ నియోజకవర్గంగా మార్చే అవకాశాలు ఉన్నట్టు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఇక 2029లో జరగబోయే ఎన్నికల నాటికి ఈ మార్పులు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ రామగుండం నియోజకవర్గంలో పెరుగుతున్న ఓటర్ల సంఖ్య భవిష్యత్తులో కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రామగుండం నియోజకవర్గం ఒకవేళ రెండుగా విభజిస్తే ఒకటి ఎస్సి ఒకటి జనరల్ గా మారే అవకాశం ఉంది. ఇలా ఉంటే రామగుండం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి ఇండిపెండెంట్ అభ్యర్థి సోమవారం సత్యనారాయణ ఎమ్మెల్యే గా గెలుపొందారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ తరపున 2014లో ఆయన విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కోరు కంటి చందర్ విజయం సాధించి టిఆర్ఎస్ లో చేరారు. 2023లో జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఘన విజయం సాధించారు. మేడారం నియోజకవర్గం ఉన్న తరుణంలో ఈశ్వర్ మాతంగి నరసయ్య మాల మల్లేశం కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేలుగా కొనసాగారు.




# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

- రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం -- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ నెల 28వ తేదీ శనివారం జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా,రాజీ మార్గంలో పరిష్కారమవుతాయని తెలిపారు.రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు.

### రాజీయే రాజమార్గం.

చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు.పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని అన్ని పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి,రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు.తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

### లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు:

ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం.

లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుంది.ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది."ప్రజలు, పోలీసులు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు" అని సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు.

## నిద్రమత్తులో డ్రైవింగ్‌పై బీమారం పోలీసుల

# ప్రత్యేక చర్యలు--డ్రైవర్లకు అవగాహన,భద్రతకు ప్రాధాన్యం

జ్యోతినగర్ ఎన్టిపిసి మార్చి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు,మంచిర్యాల జోన్ బీమారం ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో బీమారం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.రాత్రివేళల్లో పహారా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిద్రమత్తులో డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లను గుర్తించి,వారికి తక్షణమే విశ్రాంతి కల్పించే చర్యలు తీసుకుంటున్నారు.డ్రైవర్లకు ముఖం కడగించి,టీ తాగించడంతో పాటు కొంతసమయం వారితో








మాట్లాడి నిద్రమత్తు తగ్గేలా చేసి, అనంతరం మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకూడదని, అవసరమైతే విరామం తీసుకోవాలని సూచిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రమాదాలను తగ్గించడం,ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా బీమారం ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి,రాత్రి సమయంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# ఇద్దరికీ వెలుగునిచ్చిన ఫోటోగ్రాఫర్

- గుండెపోటుతో ఫోటో గ్రాఫర్ మృతి
- నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు
- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 24



పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలోని కాకతీయ నగర్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ కొయ్యడ శ్రీనివాస్ (42) సోమవారం సాయంత్రం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జీవించి ఉన్నప్పుడే తన కెమెరాతో ఎన్నో జీవితాలకు వెలుగులు నింపిన శ్రీనివాస్... మరణానంతరం కూడా ఇద్దరికీ చూపు అందించి నిజమైన మనిషితనాన్ని చాటుకున్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు సూచనలతో, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి భాస్కర్ మృతుని కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. “శ్రీనివాస్ నేత్రాలు ఇద్దరికీ చూపు ఇస్తాయి” అన్న మాటలు వారి హృదయాలను తాకాయి. తీవ్ర దుఃఖంలో ఉన్నప్పటికీ, మానవత్వానికి అంకితమవుతూ కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకుని నేత్రదానానికి అంగీకరించారు. మంగళవారం వరంగల్ నుంచి ప్రత్యేకంగా గోదావరిఖని వచ్చిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించిన తల్లి గౌరమ్మ, భార్య సుజాత, పిల్లలు రిషికేష్, మనశ్రీని, అక్క శారద--బావ తిరుపతి, సోదరుడు కిరణ్, బంధువులు మిట్టపల్లి మహేందర్, నోముల సతీష్, సుమన్, సంగెం రాజు, సదిరం రాజేశం, చిలుక అంజయ్య తదితరులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెల్ది కవిత అనంతరాములు, తాడబోయిన రాములు, రఘురామ్, రామగుండం లైన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, రాజేందర్ తోపాటు ఫోటోగ్రాఫర్లు అభినందించారు. అంతిమయాత్రలో కూడా ఒక వెలుగుదీపంలా నిలిచిన శ్రీనివాస్... తన జీవితం ముగిసినా, మరొకరి జీవితాల్లో కొత్త ఉదయం తీసుకొచ్చాడు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు నేత్రదాతకు అంత్యక్రియలు నిర్వహించారు.



# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి–24 అక్షరం న్యూస్;

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాలకుర్తి మండలంలో పర్యటించారు. పాలకుర్తి మండలం లోని తహసిల్దార్ కార్యాలయం, కన్నాల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, కన్నాల అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి తహసిల్దార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ లో వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా




ఉంచుకోవాలని, పాత సామాగ్రిని పూర్తిస్థాయిలో విక్రయించాలని అన్నారు. కన్నాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ప్రాథమిక విద్య ప్రమాణాలు అదే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పాలకుర్తి మండలం లోని నక్కి రెడ్డి పల్లి(కన్నాల) అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదల పై శ్రద్ధ పెట్టాలని, నిబంధనల ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

ఈ పర్యటనలో తహసిల్దార్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే గ్లోబల్ సైన్స్ అండ్ స్పేస్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయండి

- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 24 అక్షరం న్యూస్:

రామగిరి మండలం లోని కలవచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఇస్రో మరియు కి లాబ్స్ వారి సహకారంతో నేడు బుధవారం ఉదయం 10:00 గం:నుండి సాయంత్రం 4 గంటల వరకు సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో గ్లోబల్ సైన్స్ అండ్ స్పేస్ ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఈ ఎగ్జిబిషన్లో ఇస్రో – హెడ్ స్టూడెంట్ పబ్లిక్ అవుట్ రీచ్ డాక్టర్ ర్ . శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్టుగా ప్రతిష్టాత్మకమైన ఇస్రో వారి” స్పేస్ ఆన్ వీల్స్ బస్సు “ తీసుకురానున్నారు ఈ కార్యక్రమాన్ని రామగిరి మండల పరిధిలోగల అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సుమారు 1000 మంది తిలకించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కావున సమస్త రామగిరి మండలంలో గల ప్రజలు, విద్యార్థులు ఈ గ్లోబల్ సైన్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయగలరని కోరనైనది.

## న్యాయవాదుల రక్షణ చట్టానికి క్యాబినెట్ ఆమోదం -- నేతలకు పాలాభిషేకం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 24: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

న్యాయవాదుల రక్షణ చట్టానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు మరియు స్థానిక ఎమ్మెల్యేలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక కోర్టు ఆవరణంలో కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ నాయకత్వంలో జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కొప్పుల శంకర్ మాట్లాడుతూ, న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం న్యాయవాదుల కోసం కీలక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని తీసుకురావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కీలక పాత్ర పోషించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కూడా నేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు మేద చక్రపాణి, పాత అశోక్, దిశెట్టి అంజయ్య, టిపిసిసి కార్యదర్శి ప్రకాష్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మాదాసి శ్రీనివాస్, ముష్కే రవికుమార్, కాదాశి శేఖర్, పోయిల సాగర్, షాన్వాస్, మార్కాపురి తిలక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# 176 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది..

- **త్వరలోనే తెలంగాణ మూడు యూనిట్లు.. ఎన్ టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

విద్యుత్ ఉత్పత్తిలో విశ్వసనీయత, పారదర్శకతకు ఎన్టీపీసీ కట్టుబడి ఉందని రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఎన్ టి పి సి మిలీనియం హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే రామగుండంలో 176 మెగా వట్ల సోలార్ విద్యుత్ శక్తి ప్రారంభమవుతుందని అన్నారు. 56




మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120 మెగా వట్ల గ్రౌండ్ సోలార్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల మూడు యూనిట్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. త్వరలోనే ఈ ప్రాజెక్టులు కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రామగుండం ప్రాంతం సి క్యాటగిరి లో ఉన్నందున ఫ్లూ గ్యాస్ డీసెల్ఫరైజేషన్ సిస్టం అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ప్రస్తుతం రామగుండం లోని అన్ని యూనిట్లు తెలంగాణలోని రెండు యూనిట్లలో ఎఫ్ జి డి సిస్టం కొనసాగుతుందని అన్నారు. దేశ విద్యుత్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్ టి పి సి కు చెందిన రామగుండం -- తెలంగాణ ప్రాజెక్టులు సమర్థవంతమైన నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన విద్యుత్ ఉత్పత్తి, భవిష్యత్ అవసరాలకు సరిపడే అభివృద్ధి కార్యాచరణపై దృష్టి సారిస్తున్నాయని రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల కార్యనిర్వాహక సంచాలకుడు చందన్ కుమార్ సమంత తెలిపారు. సంస్థ కార్యకలాపాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయడంలో వార్తా మాధ్యమాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.



మంగళవారం మిలీని మహాలలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక వార్తా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన చందన్ కుమార్ సమంత సంస్థ గత ఏడాది సాధించిన పురోగతి, విద్యుత్ ఉత్పత్తి స్థిరత్వం, నిర్వహణలో మెరుగుదలపై వివరించారు. దేశంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు.

సంస్థలో సాంకేతిక పరమైన మెరుగుదలలు, నిర్వహణలో క్రమబద్ధత, పర్యావరణానికి అనుకూల చర్యలు తీసుకుంటూ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో పరిశుభ్రమైన శక్తి వనరుల అభివృద్ధిపై కూడా సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలను సమాజానికి చేరవేయడంలో వార్తా మాధ్యమాల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం సంస్థకు అత్యంత ముఖ్యమని అన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. సంస్థ కార్యకలాపాలపై స్పష్టతతో సమాచారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలనా కార్యక్రమం నిర్వహించారు. రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల కార్యనిర్వాహక సంచాలకుడు చందన్ కుమార్ సమంతతో పాటు తెలంగాణ ప్రాజెక్టు జనరల్ మేనేజర్లు ముకుల్ రాయ్, రామగుండం నిర్వహణ విభాగాధిపతి మనీష్ అగర్వాల్ అభిజిత్ దత్తా, బినోయ్ జోస్, జిఎం డి.ఎస్. రావత్, ఏజీఎం హెచ్‌ఆర్ బిజోయ్ కుమార్ సిక్దార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రామగుండం, గోదావరిఖని, జ్యోతినగర్, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన వార్తా మాధ్యమాల ప్రతినిధులు హాజరయ్యారు.




# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతమైన యూరాలజీ శస్త్రచికిత్సలు



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 24 అక్షరం న్యూస్;

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూరాలజీ విభాగంలో రెండు శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు. కొలనూరు గ్రామానికి చెందిన 27 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పితో జిల్లా ఆసుపత్రికి రాగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఆమె కిడ్నీలో సుమారు 2 సెం.మీ. పరిమాణంలో రాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో యూరో సర్జన్ డా. సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడమ వైపు రాజచీూ (పెర్క్యూటేనియస్ నెఫ్రోలిథోటమీ) పద్ధతిలో శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి డీజే స్టెంట్ అమర్చినట్లు తెలిపారు. అలాగే గోదావరిఖనికి చెందిన 45 సంవత్సరాల మహిళకు గతంలో కిడ్నీ రాళ్ల సమస్య కారణంగా డీజే స్టెంట్ (ట్యూబ్) అమర్చగా, తాజాగా శస్త్రచికిత్స నిర్వహించి ఆ స్టెంట్‌ను తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ శస్త్రచికిత్సల్లో జనరల్ సర్జన్ డా. సాయి ప్రసాద్, అనస్తీషియా వైద్యురాలు డా. భవాని పాల్గొన్నారు. ఈ రెండు ఆపరేషన్లలో పాల్గొన్న వైద్య బృందం, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో పరీక్షలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలు, కంటి శస్త్రచికిత్సలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో సేవల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే ఎవరైనా డబ్బులు అడిగినా లేదా ఇతర సమస్యలు ఉన్నా కంప్లైంట్ బాక్స్‌లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితంగా అందిస్తామని, ఎవరికి లంచం ఇవ్వవద్దని డా. శ్రీధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టిబి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

- **వరల్డ్ టిబి డే సందర్భంగా పెద్దపల్లిలో అవగాహన ర్యాలీ**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 24 అక్షరం న్యూస్:

క్షయవ్యాధి నివారణ దినోత్సవం (వరల్డ్ టిబి డే) సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అమర్చంద్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. అనంతరం క్షయవ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డా. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం "ఎస్ వి కేన్ ఎండ్ టిబి (అవును, మనం టిబిని అంతం చేయగలం)" అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షయవ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే సూక్ష్మక్రిమి వల్ల వస్తుందని, టిబి రోగి దగ్గు, తుమ్ము లేదా మాట్లాడినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని వివరించారు. రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పడటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తెమడ పరీక్ష, ఛాతి ఎక్స్‌రే వంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాధారణ టిబి రోగులకు ఆరు నెలల పాటు ఉచిత చికిత్స అందిస్తామని తెలిపారు. మొదటి రెండు నెలల ఇంటెన్సివ్ దశలో నాలుగు రకాల మందులు ఇవ్వబడతాయని, అనంతరం పరీక్షలు చేసి చికిత్స కొనసాగిస్తామని చెప్పారు. డ్రగ్ రెసిస్టెంట్ టిబి (ముదిరిన టిబి) విషయంలో గతంలో చికిత్సను పూర్తిగా చేయకపోవడం వల్ల క్రిమి మందులకు ప్రతిఘటన ఏర్పడుతుందని, ఇలాంటి రోగులకు ఎనిమిది రకాల శక్తివంతమైన మందులతో ఒకటి నుంచి రెండు సంవత్సరాల పాటు చికిత్స అవసరమవుతుందని వివరించారు. అలాగే నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమంను 2025 డిసెంబర్ 7 నుంచి 2026 మార్చి 17 వరకు నిర్వహించినట్లు తెలిపారు. లక్ష్యంగా పెట్టుకున్న 1,64,790 మందిలో 1,52,741 మందికి ఎక్స్‌రే పరీక్షలు, 22,364 మందికి తెమడ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. వీరిలో 1,421 మందికి టిబి నిర్ధారణ అయిందని, వారికి ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, సీహెచ్‌సీలు, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి మరియు రామగుండం జనరల్ ఆసుపత్రిలో టిబి తెమడ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్, ఏఆర్‌టి మెడికల్ ఆఫీసర్ అలేఖ్య, ఐఆర్‌సిఎస్ అధ్యక్షులు రాజగోపాల్, డి. శ్రీనివాస్, ఎస్. వెంకటేశ్వర్లు, టిబి ఛాంపియన్స్, ఎన్‌జీవోలు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది మరియు తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎం.సి.హెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు

- **... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**
- **రోగులకు, సహాయకులకు అవసరమైన మేర సీటింగ్ ఏర్పాట్లు**
- **ఆసుపత్రి వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు**
- **మాత శిశు సంరక్షణ కేంద్రం పని తీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-24 అక్షరం న్యూస్;

గర్భిణీ మహిళలకు ఎం.సి.హెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రసవానికి దగ్గర్లో ఉన్న గర్భిణుల వివరాలు తప్పనిసరిగా మన ఈ.డి.బీ రిజిస్టర్ లో నమోదు కావాలని కలెక్టర్ తెలిపారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలను ఆసుపత్రికి తీసుకొని వచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 182 ప్రసవాలు ఎం.సి.హెచ్ లో జరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు మరింత పెరగాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు అందించే సమాచారం సూపర్వైజర్లు క్రాస్ చెక్ చేయాలని అన్నారు. 102 అమ్మ ఒడి సేవలు మరింత మెరుగ్గా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రసవం తర్వాత కూడా తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలింతలకు, శిశువులకు రెగ్యులర్ టీకాలు వేయాలని కలెక్టర్ సూచించారు. మంథని ఎం.సి.హెచ్ గతంతో పోలిస్తే మెరుగ్గా పని చేస్తుందని, మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్యులు ఓపి సేవలు టోకేన్ ప్రకారం అందించాలని అన్నారు. ఓపి తర్వాత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు డ్యూటీ డాక్టర్ తప్పనిసరిగా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అడ్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు అవసరమైన సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్యూరిటీ, నర్సింగ్ స్టాఫ్ రోగులతో ప్రవర్తించే తీరు మెరుగుపడాలని అన్నారు. టాయిలెట్స్ రెగ్యులర్ గా క్లీన్ చేస్తూ శుభ్రంగా ఉంచాలని, నిబంధనల మేరకు ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం స్టోర్ (నిల్వ) చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలి

- **... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-24 అక్షరం న్యూస్;

ధాన్యం స్టోర్(నిల్వ) చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలంలో పర్యటించారు. పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని వైద్య కళాశాల, రాఘవపూర్ లోని జిఎంఆర్ వేర్ హౌసింగ్ గోదాములను, శాంతి నగర్ లోని వేర్ హౌసింగ్ గోదాములను లిఅదనపు కలెక్టర్ వేణు తో కలిసి కలెక్టర్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే యాసంగి సీజన్ నందు ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తుగానే ఎస్.డబ్ల్యూ.ఎస్ పరిధిలో ఉన్న గోదాములలో ఖాళీ స్థలం ధాన్యం స్టోర్(నిల్వ) చేసుకునేందుకు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గోదాములలో ఉన్న బియ్యం త్వరగా లిఫ్ట్ చేసి ధాన్యం స్టోర్ చేసుకునేందుకు వీలుగా స్థలం కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయుష్ ఆసుపత్రి నందు వస్తున్న రోగుల వివరాలు, అందుబాటులో ఉన్న మందులు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయూష్ ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్. డా. శ్రీధర్,డా. మారుతి ,డి.సి.ఎస్.ఓ. శ్రీనాథ్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి వేదికలుగా ఆలయాలు నిలవాలి

- నైతిక విలువల పెంపునకు ధార్మిక కార్యక్రమాలు దోహదపడతాయి.
- గ్రామాల్లో ఐక్యతను చాటేలా దేవాలయాల పునరుద్ధరణ జరగాలి.
- ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో మానసిక ప్రశాంతత.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్.

భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మార్చ్ 24 / అక్షరం న్యూస్ -:

: నైతిక విలువల పెంపుకు, సామాజిక చైతన్యానికి ధార్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అందుకు దేవాలయాలు వేదిక కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ మండలం సర్వారం గ్రామ పంచాయతీ ఒడ్డుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు





అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భక్తిభావం మనుషుల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తుందని, ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఐక్యతను చాటేలా దేవాలయాల పునరుద్ధరణ జరగాలని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య క్రమశిక్షణను పెంచుతాయని తెలిపారు. దేవాలయాల నిర్మాణం కేవలం పూజలకే పరిమితం కాకుండా సామాజిక చైతన్యానికి వేదికలుగా నిలవాలన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెట్టు స్వామి, సర్పంచ్ భూక్యా సునీత, భూక్యా శ్రీనివాస్, రాంబాబు, హత్తిరామ్, ఎల్ వినాయక్, శోభన్, రమేష్, శ్రీను, జుంకి లాల్, కిషన్, అశోక్, సోజల్,శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వికెసిఎం ఓసిలో సింగరేణి సంస్థ యంత్రాలతోనే బొగ్గు ఉత్పత్తి చేయాలి

- సింగరేణి కార్మికులతోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలి.
- బదిలీపై వెళ్లిన కార్మికులను తిరిగి వికెసిఎం ఓసికి బదిలీ చేయాలి.
- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి.
- కార్మిక హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు నిర్మిద్దాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.





భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 24/ అక్షరం న్యూస్ -: : వికెసిఎం ఓపెన్ క్యాస్టులో సింగరేణి సంస్థ యంత్రాలతో, సింగరేణి కార్మికులతోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని, ప్రైవేటీకరణవైపు యాజమాన్యం మొగ్గు చూపితే ప్రతిఘటిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షను సాబీర్ పాషా ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ వికెసిహెచ్పి క్రషర్ల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటుకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని, ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. కొత్తగూడెం పివికె-5 ఇంక్లైన్ నుండి వెళ్లి సత్తుపల్లిలో సుదీర్ఘకాలంగా డెప్యూటేషన్ పై పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా మార్పు చేసి, వారికి తిరిగి కొత్తగూడెం ఏరియాలో పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో జికె ఓపెన్ క్యాస్ట్ నుండి సత్తుపల్లికి వెళ్లిన సింగరేణి ఉద్యోగులందరినీ తక్షణమే వికెసిఎం ఓసికి వెనక్కి తీసుకురావాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. సంస్థ లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనం చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం తగదని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, ఎస్ నాగేశ్వర్ రావు, చందర్ రావు, రాములు, బండారు మల్లయ్య, కార్పొరేటర్ మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ క్రీడలను ప్రారంభిస్తున్న తంబూరి దయాకర్ రెడ్డి ..

- సభలో మాట్లాడుతున్న దయాకర్ రెడ్డి ..
- క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి తంబూరి దయాకర్ రెడ్డి ..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చ్ 24/ అక్షరం న్యూస్ -:

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, శారీరక దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని కలిగిస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,



సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో ఖమ్మం, భద్రాది కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి



సందర్భంగా నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కబడ్డీ క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. నేడు సమాజంలో యువత జీవితంలో అత్యంత ప్రమాదకరంగా మారిన డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నుండి బయటపడేందుకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, వినోద్, మన్నె నరేష్, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, కాసాని సందీప్, రాయపూడి రోహిత్, దోసపాటి చంద్రశేఖర్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అశోక్ నాయక్ తండ్రిని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చి 24/ అక్షరం న్యూస్ -: :

కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ తండ్రిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లో వెన్నుపూస శస్త్రచికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, కౌన్సిలర్ కడవ నవీన్ కుమార్, ధరావత్ నారాయణ, భూక్యా సర్వర్ సింగ్, పసుపులేటి సత్యం, సప్పిడి రాధాకృష్ణ, పుల్లారావు, వెలుగు సుధాకర్, పోతుల కృష్ణ, బానోత్ శంకర్, బానోత్ సాయి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఫార్మా సెజ్‌లకు ప్రాధాన్యం..

- దేశంలో 15 ఎస్ఈజెడ్‌లు..అందులో రెండు తెలంగాణలోనే



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చి 24/ అక్షరం న్యూస్ -:: దేశంలో ఔషధ రంగ అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక మండలులు (ఎస్ఈజెడ్‌లు/సెజ్‌లు) కీలకంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

### తెలంగాణకు రెండు ఫార్మా సెజ్‌లు..

దేశవ్యాప్తంగా ప్రస్తుతం 15 ఫార్మా ఎస్ఈజెడ్‌లు నోటిఫై అయ్యాయని కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధికి ఇవి కీలకంగా మారుతున్నాయి. ఈ సెజ్‌లలో మొత్తం 56 ఔషధ యూనిట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అదనంగా దేశంలోని ఇతర ఎస్ఈజెడ్‌లలో ఫార్మా, బయోటెక్ రంగాలకు చెందిన 116 యూనిట్లు పనిచేస్తున్నాయి.

### పోలెపల్లి, లింగోజిగూడెం సెజ్‌లు కీలకం..

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి గ్రామంలో టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో 101.17 హెక్టార్లలో ఫార్మా ఫార్ములేషన్ ఎస్ఈజెడ్ 2007లో ఏర్పాటు చేశారు. ఇందులో 14 యూనిట్లు పనిచేస్తున్నాయి.

అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలో డివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో 50.946 హెక్టార్లలో మరో ఫార్మా సెజ్ 2019లో నోటిఫై అయింది. ఇందులో ఒక యూనిట్ కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

### ప్రైవేటు పెట్టుబడులతో ఎస్ఈజెడ్‌ల ఏర్పాటు..

ఎస్ఈజెడ్ చట్టం-2005, నిబంధనలు-2006 ప్రకారం ఈ సెజ్‌లు ప్రధానంగా ప్రైవేటు పెట్టుబడుల ఆధారంగా ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వ్యక్తులు కూడా ఎస్ఈజెడ్‌లను స్థాపించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుల మేరకు బోర్డ్ ఆఫ్ అప్రూవల్ ప్రతిపాదనలను పరిశీలిస్తుందని వివరించారు.

## రబీవరికొనుగోళ్లపైముందస్తుగానే ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్: విక్టర్





కామారెడ్డి /మార్చ్ 24/అక్షరం న్యూస్; కామారెడ్డి జిల్లాలో రాబోయేరబి కొనుగోళ్ల కు సంబంధించి జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారంకామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతవహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏప్రిల్ ఒకటినుంచివరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల ని దీనికి సంబంధించినఏర్పాట్లను ముందు గానే పూర్తిచేసుకోవాలనిసంబంధిత అధికా రులను ఆదేశించారు ప్రతి ధాన్యం కొనుగో లు కేంద్రంలో టార్పాలైన్లు ఎలక్ట్రానిక్ తూ కాలుమైస్చర్ మిషన్ వరిధాన్యంక్లీనర్ లను సిద్ధంగా ఉంచుకోవాలనిసూచించారు కొను గోలులో నాణ్యత ప్రమాణాలు తేమశాతం నిబంధనలు పాటించే అంశాలపై విస్తృతం గా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లాకు చెందిన సంబంధిత అధికారులు ఆయా సొసైటీల సిబ్బంది సొ సైటీల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొ న్నారు